ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, కాజా సినీవార్తలతో వెలువడుతున్నది | తప్పక చదవండి

ఉదయం

సంపుటం

సంవత్సరం

24-4-1975

THE ANDHRAPATRIKA

Regd. H / VI. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటి 62

సంచిక : 23

పుటలు : 4

వెల : 25 పైసలు

# మిగులు భూముల డిక్లరేషనులపై అభ్యంతరాల సేకరణకు ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 23 : గరిష్ట భూపరిమితుల చట్టం కింద కమతాల వివరాలు తెలియజేయడానికి చివరిరోజు (ఏప్రిల్ 11) నాటికి రాష్ట్రం మొత్తం మీద 3.87లక్షల డిక్లరేషన్‌లు దాఖలు అయినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు విలేకరులకు తెలియజేశారు. కాని ఇట్టి రీత్యా 2.60లక్షల డిక్లరేషన్‌లు మాత్రమే దాఖలు కాగలవని ప్రభుత్వం లెక్కవేసింది. అంటే 127 వేల డిక్లరేషన్‌లు అసలుగా దాఖలైనవన్నమాట.

ఇప్పుడు డిక్లరేషనులను పరిశీలించి, వాటిలో కేంద్రాలతో నోటీసులు జారీచేయవలసి వుంటుంది. వీటిలో వివిధ పరిశీలించి, అభ్యంతరాలు ఏవైనా వుంటే దాఖలు చేయవచ్చునని కూడా ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

వివిధ జిల్లాలలో దాఖలైన ఈ డిక్లరేషన్‌ల పరిశీలనకు 200 మంది స్పెషల్ తాసిల్దార్లను కూడా ప్రభుత్వం నియమించింది.

నిశ్చితమైన లేదనాటికి దాఖలైన డిక్లరేషనులలో తెలంగాణాలో వెనకబడిన జిల్లాలలో హైదరాబాద్ (37000) లో కూడా అయినాయి. ఆ ప్రాంతంలో మరోక వెనకబడిన జిల్లా మహబూబ్‌నగర్‌లో 36000 దాఖలైనాయి. కోస్తాజిల్లాలలో విశాఖపట్నం జిల్లాలో అతితక్కువ (9000) దాఖలైనాయి.

జిల్లాలవారీగా డిక్లరేషన్‌ల వివరాలు ఇవి—

నల్గొండ (37,000), మహబూబ్‌నగర్ 36,000, విశాఖపట్నం 9,000, కడప 10,000, చిత్తూరు 10,000, శ్రీకాకుళం 12,000, అనంతపురం 27,000, నెల్లూరు 14,000, తణ్ణీరుగోదావరి — 22,000, కృష్ణా 21,000, గుంటూరు 21,000, కర్నూలు 20,000, హైదరాబాదు 20,000, వరంగల్లు 15,000, నిజామాబాద్ 10,000 మెదక్,18,000, ఖమ్మం 15,000, ప్రకాశం 17,000 కొత్తగోదావరి 17,000, కరీంనగర్ — 17,000, ఖమ్మంజిల్లా వివరాలు ఇంకా తెలియలేదు.

ఇప్పటికీ ఆలస్యపు తర్వాత కూడా డిక్లరేషనులు వస్తున్నవని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి చెప్పడంపారు. వ్యవధి దాటిన తర్వాత దాఖలైన వాటిపై చట్టం ప్రకారం ఎటువంటి కిక్కా చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయించగలదన్నారు.

దాఖలైన డిక్లరేషనులను ఈ నెలాఖరు నుండి ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ప్రకటించడం జరుగుతుంది. ప్రకటించిన 15 రోజులలోగా గ్రామ వ్యవసాయదారులు తమకు వుండే ఆస్తులను ఏవో తెలుపుకొనవచ్చునన్నారు. తర్వాత ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా నియమించబడిన డిప్యూటీ తాసిల్దార్లు డిక్లరేషన్ పత్రాలు, అడంగల్, పిరికీలు జరుపుతారు. డిప్యూటీ తాసిల్దార్లు నియోజకవర్గ ట్రిబ్యూనల్స్ నివారణ జరుపుతారు. ఈ కార్యక్రమం అంతటికీ కొన్ని నెలల సమయం పట్టగలదని అయన అంచనా వేశారు. ఖచ్చితంగా ఫలానా మాసంలోగా అప్పటికల్లా పూర్తి చేయవలసిందిగా చెప్పడానికి సాహసించలేమన్నారు. అన్నీ సవ్యంగా జరిగితే ఎన్నో ఏడాది ఇదే కాలంలోగా వడుపు పూర్తి కావచ్చునని మాత్రం ఇవాళ్టికి చెప్పగలమన్నారు.

## పచ్చే నెలాఖరులో సోమవారాలకు శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23: నెల్లూరు నల్గొండ సమీప ప్రాంతాల్లో ఈ యేడు 50 లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసినదని, వచ్చే నెల ఆఖరులో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ఆ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారని మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి వాయుడు అన్నారు.

ఈ ప్రాజెక్టుకి 17కోట్ల రూపాయలు అంచనా వేశారు. బడిపిల్లమందలి ఈ ప్రాజెక్టు మంజూరు చేశారు. నల్గొండ నల్గొండ జిల్లా ప్రాంతానికి, నీళ్ళు పెట్టే ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు లాభిస్తుంది.

# అగ్రరాజ్యాల చర్యలకు ఇండొనీసియా. భారత్ సమిష్టి ప్రతిఘటన: చవాన్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 భారత్—ఇండోనీసియాలు సంబంధించిన కీలక పరిస్థితి ప్రాంతాల్లో అగ్రరాజ్యాలు ఒకదానికి మరొకటి ప్రతికారంగా తీసుకొనే చర్యల ప్రభావాన్ని పూర్తిగా నిర్మూలించలేక పోయినా, వాటి విషయంలో జాగరూకత వహించేందుకు ఉభయ దేశాలు సంయుక్తంగా కృషి చేయాలని విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు సూచించారు.

ఏబంధరాజ్యాలూ భారత్,ఇండోనీసియాలు ఈ ప్రభావాన్ని తొలగించడానికి కృషి చేస్తున్న పని, కాని యిక లక్ష్యాల సాధనకు మరింత ఇంకా చాలా దూరం పయనించవలసి ఉన్నదని అయన అన్నారు. అగ్రరాజ్యాల చర్యలు భారత్ ఇండోనీసియాలు రెండింటికీ భిన్నదళ సమస్యలను కల్పించవని అయన చెప్పారు.

ఒకర్తకు చెందిన కీలక, అంతర్జాతీయ ఉద్యమాల కేంద్రం, న్యూఢిల్లీకి చెందిన దక్షిణ ఆసియా అధ్యయన సంస్థల సంయుక్త ఆధ్వర్యాన "భారత్—ఇండోనీసియా"లపై ఏర్పాటైన గోష్ఠికి శ్రీ చవాన్ ప్రారంభోపన్యాసం చేశారు.

ఈ గోష్ఠిలో ఇండోనీసియా నుంచి అధ్యక్షుడు సుహార్తో సంబంధాల రిప్రెజెంటేటివ్ జనరల్ ఆలుమొలెటోపో, జనరల్ పోగుర్దాని, మేజర్ జనరల్ ఒలా ఫ్రిల్ రతిమినల్‌లు భారత్ తరఫున రక్షణవ్యవహారాల అధ్యయనసంస్థ డైరెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ అయూబ్, సాంబిఖుర్ ఇంటర్నేషనల్ పీస్ అండ్ సెక్యూరిటీ, జనరల్ మేనేజర్ రాయబారి సిపిర్‌గుప్తాలు పాల్గొంటున్నారు.

భారత్—ఇండోనీసియాలు తమ తమ లభ్రిప్రయోజనాలు, ఆశయాలను బాగా అవగాహన చేసుకొనేందుకు మీరుగా, ఉభయదేశాలు తమ అనుభవాలను, ఉద్దేశాలను పరస్పరం పంచుకొనేందుకు విస్తృతమైన అవకాశాలకలవని శ్రీ చవాన్ అన్నారు. వీటి ప్రాతిపదికపై, ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలను పెంపొందించే విషయంలో సహకరించుకొనే గల నిర్దిష్టమైన మార్గాలను కనుగొనడం సాధ్యమవుతుందని అయన అన్నారు

ఇండో చైనాలో కలుగుతున్న ఆశ్చర్యకర మైన మార్పులను గురించి శ్రీచవాన్ ప్రస్తావిస్తూ, ఈ పరిణామాల ప్రభావం భారత్, ఇండోనీసియాలపైన, అగ్రరాజ్యాలపైనా కూడా పడు అవకాశమున్నదన్నారు. విదేశీ జోక్యం లేకుండా తమ లక్ష్యాన్ని నిర్మించుకోనీ, స్వాతంత్ర్యాన్ని రూపొందించుకోడానికి ఇండో చైనా ప్రజలు సాగించిన వీరోచిత పోరాటం ఫలితమే ఇండోచైనాలో ఏర్పడిన పరిణామమని అయన అన్నారు.

1971 తర్వాతి, బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఆవిర్భవించడంలో ఉపఖండంలో మరో కీలకమైన మార్పులు సంభవించినవని శ్రీచవాన్ అన్నారు.

సింగపూరు కూడా సంక్షోభ స్థితిలో నుండి బయటపడింది. అయితే సింగపూర్ రాష్ట్ర నవ ఉద్యమం ఎదుర్కొంటున్న ప్రత్యేక అవరోధాలు ఇంకా పరిశీలనలో వున్నాయని అయన అన్నారు. అగ్రరాజ్యాల చర్యలు భారత్ ఇండోనీసియాలు రెండింటికీ భిన్నదళ సమస్యలను కల్పించవని అయన చెప్పారు.

ఇటువంటి గోష్ఠులు ఒకటి వచ్చి భాష్యాలను సరిదిద్దడానికి, భారత్— ఇండోనీసియా వంటి మిత్ర దేశాలు కీలక సమస్యలపై స్వతంత్రమైన అవగాహనకు రావడానికి తోడ్పడగలవన్న ఆశాభావాన్ని శ్రీ చవాన్ వ్యక్తపరచారు.

ఆగ్నేయాసియాలో శాంతి, స్వేచ్ఛ, అటస్థీకరణకు ఆగ్నేయాసియా దేశాల సంఘం ఇండోనీసియా, మలేషియా, సింగపూర్,థాయ్‌లండ్, ఫిలిప్పీన్స్) చేసిన ప్రతిపాదనను భారత్ పూర్తిగా సమర్థించిందని శ్రీ చవాన్ చెప్పారు.

అదేవిధంగా హిందూ మహాసముద్ర తీరస్థ దేశాలు, హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా ప్రకటించినవని, వాస్తవానికి ఈ రెండు ప్రతిపాదనలు పరస్పర సంబంధం కలిగి ఉన్నవని అయన అన్నారు.

అణుశక్తి సమస్యను గురించి శ్రీ చవాన్ ప్రస్తావిస్తూ, భారత్ గత 30 సంవత్సరాలు అర్థిక, సాంకేతికాభివృద్ధి లక్ష్యంతోనే అణుశక్తి అభివృద్ధికి కృషి చేస్తున్నదన్నారు.

# తోట రామస్వామికి పి.సి.సి. అధ్యక్ష పదవి: ఢిల్లీలో కాసు, పి. వి. వర్గాల ప్రయత్నం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 : ప్రస్తుత రాష్ట్ర ఆడ్‌హాక్ సంఘాన్ని కాంగ్రెసు అధిష్టానవర్గం పునర్వ్యవస్థీకరించకపోతే, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామిపేరును ఆ సంఘం అధ్యక్ష పదవికి సూచించేందుకు దేశీయాంగ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, అఖిల భారత కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావుకు సన్నిహితులైనవారు ఇక్కడ ప్రయత్నాలు జరుపుతున్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏర్పరిచిన లక్ష్యపరంపరేతరాన్ని పురస్కరించుకుని శ్రీ రామస్వామి రెండురోజులక్రితం ఇక్కడకు వచ్చారు. శ్రీ రామస్వామి గౌరవార్థం దేశీయాంగ మంత్రి విందు తమ ఇంట్లో విందు చేశారు. ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుమారు 30 మంది పార్లమెంటు సభ్యులు ఈ విందుకు హాజరయ్యారు.

శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ఆడ్‌హాక్ కాంగ్రెసు సంఘాన్ని కాంగ్రెసు అధిష్టానవర్గం త్వరలోనే పునర్వ్యవస్థీకరిస్తుందని బ్రహ్మానందరెడ్డి, పి. వి. నరసింహారావు వర్గంవారు బాగా ప్రచారం- చేస్తున్నారు. ఈ ప్రచారాలనుంచి వాస్తవ విషయాలను వేరుచేయడం, ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నాయకత్వం త్వరలోనే మారగలదన్న వారినమ్మకానికి ప్రాతిపదిక ఏమిటో ఇదమిత్థంగా తెల్పుకొనడం కష్టం కలదు వ్యవస్థీకృతమైన ప్రస్తుత తరుణంలో కష్టమైనప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ఆడ్‌హాక్ కాంగ్రెసు సంఘాన్ని త్వరలో పునర్వ్యవస్థీకరించే పథకం ఏదీలేదని అధిష్టానవర్గానికి సన్నిహితులైనవారుతెల్పుతున్నారు. శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిగానున్న, శ్రీ వెంకటనారాయణ పి. సి. సి. అధ్యక్షుడ గానున్న కొనసాగుతున్నట్లయితే రానున్న లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ జనసింహారావు వర్గంవారు ముమ్మరమైన ప్రచారం ప్రారంభించారు. లోక్‌సభ మాజీ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్రంలో ప్రారంభించిన ఉద్యమాన్ని ఎదుర్కొనగలిగిన శక్తి ప్రస్తుత రాష్ట్ర నాయకత్వానికి లేదని వారు భావిస్తున్నారు.

అయితే రాష్ట్రంలో శ్రీ సంజీవరెడ్డి ప్రారంభించిన ఉద్యమాన్నిగాని, ఇతర సమస్యలను గాని ఎదుర్కొనటానికి కొత్త నాయకత్వం ఏ మాత్రపు విధానాన్ని అనుసరించాలో వారు చెప్పటంలేదు.

శ్రీ వెంగళరావుగారు వ్యక్తిగతంగా శ్రీ బ్రహ్మానందరెడ్డి వర్గం శ్రీ జనసింహారావు వర్గం కొన్ని సంవత్సరాలుగా కలిసి ఉన్నప్పటికీ, ప్రస్తుత రాష్ట్ర నాయకత్వాన్ని దెబ్బతీయడానికి రెండు వర్గాలు కలిసి వ్యూహరచన సాగిస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెసు తాత్కాలిక సంఘానికి తోటరి

(మిగతా 2 వ పేజీలో)

"ఏమెవ్! ఈ అప్పం ఏదో వాసన వేస్తోంది, తినమన్నావా ? మొన్న క్కడో చెడిపోయిన ధాన్యం తిని 140 మంది చనిపోయారట!"

# అమరావతి వద్ద బస్సు ప్రమాదం: 8 మంది దుర్మరణం

గుంటూరు, ఏప్రిల్ 23 : నిన్న సాయంకాలం అమరావతికి రెండుకిలోమీటర్ల దూరంలో యాత్రికుల బస్సుఒకటిబోల్తాపడి ఎనిమిదిమంది మరణించారు. 26 మంది గాయపడ్డారు.

యాత్రికులు భద్రాచలం, అమరావతి మొదలయినయాత్రా స్థలాలను సందర్శించిన అనంతరం గుంటూరుకు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

రోడ్డు పగిలిపోవడంవల్ల ప్రమాదం జరిగినట్లు డ్రయివరు చెబుతున్నాడు.

# పురపాలక సంఘాలకు సెప్టెంబరులో ఎన్నికలు

## — ముఖ్యమంత్రి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, ఏప్రిల్ 23 : రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలకు ఆ ఏడాది సెప్టెంబరు ఆఖరులోగా ఎన్నికలు జరుగుతాయని, కొత్త సంఘాలు అక్టోబర్ 1వ తేదీన అధికారం స్వీకరించే విధంగా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న సాయంకాలం ఇక్కడ పురపాలక సంఘ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేస్తూ తెలియజేశారు.

మునుపటి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుచే శంకుస్థాపన చేయబడిన ఈ భవనం 11.36 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబడింది.

శ్రీ వెంగళరావు తమ ప్రసంగం కొనసాగిస్తూ తిరుపతిలో నీటి ఎద్దడి గురించి ప్రస్తావించారు. నిధుల కొరత వల్ల కళ్యాణీ రిజర్వాయర్ పథకం పూర్తి కాకుండా ఆగిపోవడం జరిగిందని ఆయన అన్నారు.

ఈ పథకాన్ని వచ్చే సంవత్సరం జూన్ నాటికల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రకటించిన విధంగానే 20 లక్షల రూపాయలు ఈ పథకానికి వెంటనే మంజూరు చేయవలసిందిగా దేవస్థానం ధర్మకర్తల మండలికి ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు.

తిరుపతిలో మంచినీటి సరఫరా పరిస్థితిని మెరుగుపరచేందుకు జాప్యం చేయకుండా సకాలంలో పట్టణంలోని [illegible] లగు చర్యలు తీసుకోవలసిందిగా, చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ రాజాజీని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కలెక్టరు ఈ సమస్యతో పాటే ప్రభుత్వం అనుమతి పొందకుండానే చేపట్టిన పనులు, ప్రభుత్వం అయిన చర్యలు ఆచరించవలసిందిగా రెలిపారు. అనుమతికోసం మేము ఉండుండా సకాలంలో తగు చర్యలు తీసుకున్నట్లయితే ప్రభుత్వం ఏ అనర్థాలకు పాల్పడకుండా ఉండేదని, పరిపాలన సమర్థవంతంగా జరిగేటట్లు వారికి స్వేచ్ఛ ఇవ్వడం అవసరమని అన్నారు. తిరుపతిలో మంచినీటి సమస్యకు పథకాలకు అయ్యే ఖర్చులో అధిక భాగం భరించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఇష్టపడటంలేదన్న ఫిర్యాదులు ప్రస్తావించి, దేవస్థానం ఒకటి, ప్రభుత్వం మరొకటి కాదు అట్టి ఆలోచనలన్నిటినీ ఆస్థానంలేదని, ఈ సందర్భంలో అవసరమైన మొత్తాన్ని చెల్లించవలసిందిగా దేవస్థానాన్ని అడిగినందుకు బరువుతుందని శ్రీ వెంగళరావు అన్నారు.

తిరుపతిలో నీటి ఎద్దడి తగ్గించాలని స్థానిక కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ విజయభాస్కర్ మరియు మేయర్ విజ్ఞప్తిని ప్రస్తావించి, ముఖ్యమంత్రి ప్రత్యేకంగా గుడుపాలాల కొరకు ఇక్కడ బోర్లు తగ్గించాలని అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

# వంశధారకు అదనంగా రు2కోట్లు కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 23 : వంశధార ప్రాజెక్టుకు ఈ ఏడాది బడ్జెట్‌లో కేటాయించిన ఒకకోటి రూపాయలకు తోడు మరోరెండు కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించడానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మంజూరు చేశారని పథకాలపై నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వనిరెడ్డి కృష్ణమూర్తివాయుడు నేడు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

ఈ ప్రాజెక్టుకు 18 కోట్ల ఖర్చుతో తొలిదశలో 148 వేల ఎకరాలు మరిదశలో 150 వేల ఎకరాలు సాగులోకి రావచ్చునిలా ఏనా చేశారు. తొలిదశ ప్రాజెక్టు పనులు 1977కి అనుభవంలోకి రావడానికి కృషిజరుగుతోందని మంత్రి తెలిపారు.

**రైవాడ జంధూపతి ప్రాజెక్టులు**

శ్రీకాకుళం జిల్లాలో జంబాపతి, పెదంకి ఉంటి అలాగే ప్రాజెక్టులకు, విశాఖజిల్లాలోని రైవాడ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సెప్టెంబరులో శంకుస్థాపన చేస్తారని కూడా మంత్రి శ్రీ కృష్ణమూర్తివాయుడు చెప్పారు.

కర్నూలు జిల్లాలోని ఎర్రదొడ్డిపాడు ప్రాజెక్టు, రాయలసీమలో మరో రెండు మధ్యతరహా ప్రాజెక్టులను వచ్చేనెల పని ప్రారంభం చేసే సన్నాహాలు చెస్తున్నామని కూడా మంత్రి శ్రీ కృష్ణమూర్తివాయుడు వివరించారు.

———○———

మద్రాసు, ఏప్రిల్ 23 : తమిళనాడు ప్రభుత్వం, ఆరోగ్య కారణాలవల్ల మద్యం పర్మిట్ పొందదలచిన రోగులకు లక్షకు ఫీజు రు. 100 లు, పర్మిట్ పొడిగింపునకు రు. 50 ల ఫీజు నిర్ణయించింది.

# కాకినాడలో సిటీబస్ దగ్ధం: పోలీసుల పని అని ఆరోపణ

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, ఏప్రిల్ 23: సోమవారంనాటి రాత్రి ప్రత్యేక పోలీసు పికెటింగ్ వాడ వద్దనే సిటీ బస్సు తగలబెట్టారన్న ఆరోపణపై పికెటింగ్ పోలీసులు నిన్న [illegible] అలాగే ఒకే డ్రయివర్ కండక్టర్ నిర్వహించే ప్రత్యేక పోలీసులను, బస్సు డ్రయివర్‌ను మధ్య చెగ్గవాడం ప్రాంతాలకు తరిగిందని, బస్సు మీద రాళ్ళు వర్షం కురిసిన ఫలితంగా డ్రయివరుకు, ప్రయాణికులకు గాయాలు తగిలాయని చెప్పడంలోపల బస్సులోని వారు బస్సును అక్కడే వదిలి వెళ్ళిపోయారు. ఆ ప్రదేశం సమీపాన పోలీసు దళానికి వెంటనే బస్సు యజమానులు సమాచారం అందించారు. వారు వచ్చి బస్సు తగలబెట్టారని ఆరోపించడంలేదు. నిన్న ఉదయం 9 నుండి సంధ్యవేళ్ళ 2.30 గంటలవరకు కాకినాడలో లగ్గి కీలక ప్రాంతాలలోను కర్ఫ్యూ పూర్తిగా స్థంభించి పోయాయి. కర్ఫ్యూను రోడ్డుపై అర్థంగా పరిపాలించారు. [illegible] విద్యార్థులకు [illegible] పికెటింగ్ [illegible] నిర్బంధంలోకి తీసుకున్నట్టు తెలియ వస్తోంది. వస్తున్న సమాచారం ప్రకారం [illegible] సిటీబస్సు గ్రామీణ [illegible] పేర్కొనబడిన ఈ బస్సు [illegible] ప్రత్యేక పోలీసులు, ఒక్క డ్రయివర్ మధ్య చెగ్గవాడం ప్రాంతానికి

## గంటల పంచాంగం

శ్రీ రాక్షసనామ సం. చైత్ర శుద్ధ త్రయోదశి: 1975 వ సం. ఏప్రిల్ 24 సోమవారము: తు. త్రయోదశి: ఉ. 7.15, తరువాత శుద్ధి తె. 4.13, హస్త రా. 7.35, శుభ వర్జ్యం: ఉ. 6.55 వరకు. వర్జ్యం: రా. 2.53 మొదలు 4.21 వరకు.

1975 వ సం. ఏప్రిల్ 25 మంగళవారము: శ్రీ. పూర్ణిమ: రా. 1.25, చిత్ర: సా. 5.28, వర్జ్యం: రా. 10.39 మొదలు 12.8 వరకు.

**శివలెంక శంభుప్రసాద్**
సంపాదకుడు
(1938 — 1972)

# ఆంధ్రపత్రిక

ఒరుతేయవి యొనరించిన
వరవర యుత్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
వరాయణము పరమ ధర్మవరముం జెల్లన్
(మహాభారతము)

శ్రీ రాక్షసనామ సం. చైత్ర శుద్ధ త్రయోదశి: గురువారం

## ఆర్.టి.సి. అభివృద్ధి

—:o:—

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఎ.పి.ఎస్. ఆర్.టి.సి.) ఆదాయం 1974–75లో అంతకి ముందు సంవత్సరంకన్నా సుమారు వలభయి శాతం పెరిగిందని ఆ సంస్థ అధ్యక్షులు శ్రీ వలసని నరసింగరావు వెల్లడించారు. ఆదాయం 16 కోట్ల రూపాయలు పెరిగినప్పటికీ లాభాలు అంతగా పెరుగలేదని ఆయన అన్నారు. అదనపు వేతనాల భారం ఇంచుమించు 338 లక్షల రూపాయలని ఆయన అన్నారు. చివరికి మిగిలిన లాభం సుమారు 322 లక్షల రూపాయలు కొత్త సంవత్సరంలో ఆదాయం 71 కోట్ల రూపాయలు ఉండవచ్చునని శ్రీ నరసింగరావు అన్నారు. అయినా కొన్ని కోట్ల కాశాలు ఎక్కువ అవుతాయి.

## రాష్ట్రంలో హఠాత్తుగా 3 విద్యుత్ యూనిట్ల మూత

(ఆంధ్రపత్రిక సౌజన్యం)

హైదరాబాదు, ఏప్రిల్ 23: ఆంధ్రప్రదేశ్ అసలే తీవ్రమయిన విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్న దశలో అకస్మాత్తుగా గత రెండు మూడు రోజులలో 145 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేసే మరొక మూడు యూనిట్లు చెడిపోయి రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి మరింత విపరీతంగా పడిపోయింది.

కొత్తగూడెం విద్యుత్ కేంద్రం రెండవ విభాగంలో 85 మెగావాట్లు ఇస్తున్న యూనిట్ రామగుండంలో 20 మెగావాట్లు నెల్లూరులో 15 మెగావాట్లు ఉత్పత్తి చేస్తున్న యూనిట్లు దెబ్బతిని ఉత్పత్తి స్తంభించిపోయింది. ఇనిగాక కొన్ని వారాల క్రితం గ్రుగువశిలెరులో ఒకభాగంలో సుమారు 40 మెగావాట్లయినా అవుతున్న ఉత్పత్తి నిలిచిపోయిన విషయం తెలిసినదే. వీటితో అసలే రాని చాలకుండా వున్న సుమారు 220 మెగావాట్ల ఉత్పత్తి ఇప్పుడు దాదాపు 350 మెగావాట్లకు తగ్గిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుదుత్పత్తి ఇంత తక్కువగా జరగడం గత పదిహేనేళ్లలో ఇదే మొదటి సారి అని చెప్పవచ్చు.

ఆందోళనకరంగా పరిణమించిన ఈ పరిస్థితి దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వాన్ని తక్షణమే పది మెగావాట్ల విద్యుత్‌నైనా సరఫరా చేయమని కోరింది.

మొన్న సాయంత్రం ఇక్కడ జరిగిన ఉభయ రాష్ట్రాల ప్రతినిధుల చర్చల్లో నమావేశంలో రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం, ఒరిస్సా విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ దివ్యలోచన్ శేఖర్‌దేవ్ రాష్ట్రం కోర్కెను తెలియజేశారు.

ఒరిస్సాలో పొగులు విద్యుత్ వున్నందున ఈ కోర్కెను శ్రీ దేవ్ పరిశీలిస్తున్నారని తెలుస్తున్నది.

### ఒరిస్సా వాదం

మాచ్‌ఖండ్ విద్యుదుత్పత్తి కేంద్రంనుంచి గత పదిహేనేళ్లనా లభిస్తున్న విద్యుత్తులో పరిమితికి మించి ఆంధ్రప్రదేశ్ వాడుకున్న విద్యుత్ పైన ఇప్పటివరకు అయిన నిర్వహణ, పంపిణీ ఖర్చులు వెల్లించమని ఒరిస్సా ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని 21 న కోరింది.

ఉభయ రాష్ట్రాల సమిష్టి ప్రాజెక్టుగా చేపట్టబడిన మాచ్‌ఖండ్ కేంద్రంయొక్క కంట్రోలు బోర్డు సమావేశం 21 సాయంత్రం భువనేశ్వరంలో జరిగింది. రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జి. రాజారాం అధ్యక్షత వహించారు. ఒరిస్సా నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ దివ్యలోచన్ శేఖర్‌దేవ్ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ యస్.ఆర్. హోటా, విద్యుత్ ప్రాజెక్టుల సీ ఇంజనీరు శ్రీ కె. యం.పట్నాయక్, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు శ్రీ నార్ల లాతారావు కార్యదర్శి శ్రీ ఉమావతి, చీఫ్ ఇంజనీరు శ్రీ ఎం. వి. అరిం ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు.

ఒరిస్సామంత్రి శ్రీ దేవ్ ఈ సమావేశములో చేసిన పై విజ్ఞప్తిని పరిశీలించదానికి శ్రీ రాజారాం అంగీకరించారు. ఈ ఖర్చుల మొత్తం ఏ పేరుకు పుంటుందో లెక్కలు తయారుచేయమని ఆయనరాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి అధికారులను ఆదేశించారు. కంట్రోలు బోర్డు సమావేశమయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని శ్రీ రాజారాం సమావేశపు గంటలోపున కొనసాగిన చేటి సమావేశానంతరం పత్రికా విలేకరులతో చెప్పారు.

పద్నాలుగేళ్ల తరువాత మాచ్‌ఖండ్ కంట్రోల్‌బోర్డు సమావేశం జరిగింది. సమావేశంలో ఈ పద్నాలుగేళ్లనా పేరుకొనిపోయిన సమస్యలను గూర్చి విస్తృతంగా చర్చించి కొత్త ఇబ్బందులుకలిగి ఉన్నాయి తీసుకున్నారు. ఉభయరాష్ట్రాల మధ్య పున్న ఒప్పందం ప్రకారం ఆంధ్ర ఒరిస్సా 70:30 నిష్పత్తిలో ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలపై ఖర్చు భరించారు. అదే దామాషాలో విద్యుత్ వాడకం కూడా జరగాలి. గత పద్నాలుగేళ్లలో, ప్రాజెక్టు తిరగబడంచేతనూ ఆమోదం భవిష్యత్తులో జరగవలసిన పనుల అంచనాల తయారీ ఉద్యోగుల వేతనాల పెరుగుదల తదితర విషయాల పరిశీలన ఈ సమావేశంలో

(మిగతా 8 వ కాలంలో)

## స్మగ్లర్లపట్ల ప్రభుత్వం ఆపేక్ష: లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: బొంగపాటు రూపాయలు చేసినందుకు నిర్బంధింపబడిన వారిమీద, ఎక్కువకాలం జైలులో తరిగిన ఇబ్బంది పడ్డ విషయ చూపకుండా జరుగుతున్నందుకు చేయ లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు కోపంతో నిరసన తెలిపారు.

బొంగపాటు రవాణా ఆరోపణపై జైలులో పెట్టబడిన వారికి, బదులుప్రకాశ్ నారాయణ్ ఉద్యమం సందర్భంగా జైలులో పెట్టబడిన వారికి సమానమైన ఎంత ఇబ్బంది అవుతున్నదో చెప్పాలంటూ అడుగుతూ ప్రశ్న పై సభలో 45 నిముషాలపాటు వాగ్వాదం జరిగింది.

రేవీయాంగమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి యిచ్చిన జవాబుకు ప్రతిపక్ష సభ్యులు సంతృప్తి కలిగించక పోవడంతో అంతే కోపోద్రిక్తతతో కూడిన వాగ్వాదాలు దారి తీసింది. సభాధ్యక్షులవారికి అడ్డు తగులుతూ ప్రతిపక్షానికి సభాపతి విజ్ఞప్తి చేశారు.

శ్రీ హనుమంతప్ప కవ్వాయ్ ప్రశ్న సంబంధించిన రాయని సభాపతి ప్రకటించి వస్తుంటే, బొంగపాటు రవాణాదార్లలో కొంత మంది ఫిల్మ్ స్టార్లు తిరగడానికి ఎంత ఖర్చు అయింది? అని అడిగారు ఒక తరుణంలో సభాపతి అయినను ఉద్రేకం హెచ్చరించడం కూడా జరిగింది.

శ్రీ కన్వాయ్‌ని మందలించాలని ఒక తరుణంలో శ్రీ ఎస్. ఎస్. పాండే మరి కొంచెం కాంగ్రెస్ సభ్యులు సూచించారు.

ఇది కాంగ్రెస్ సభ్యులకు ప్రతిపక్ష సభ్యులకు మధ్య కోపోద్రేకంలో కూడిన వాగ్యుద్ధానికి దారి తీసింది. సభా కార్యక్రమం విసరాలను ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తికి పంపదానికి, సందర్భగౌరవం తమ్మిపంచాక సభాపతి సంతోషత తెలిపారు. నిబంధనల ప్రకారం ఆయన సభా కార్యక్రమం నిర్వహించవలసి వస్తుందని సభ్యులు తమ నిర్ణయాన్ని ఆమోదించవలసి వస్తుందని అయిన అన్నారు. సభా కార్యక్రమానికి విఘాతం అవకుండా కలిగించడానికి వీలు లేదని ఆయన తెలిపారు.

## న్యాయవేత్తలతో స్థిరమైన బృందం: అవినీతి ఆరోపణల దర్యాప్తుకు ఏర్పరచాలని వాజ్‌పేయి సూచన

లక్నో, ఏప్రిల్ 23: రాజకీయ రంగంలోను, ప్రజాజీవనంలోను సంబంధం గల వ్యక్తుల పై గల, అవినీతి ఆరోపణల దర్యాప్తు నిర్వహించేందుకు న్యాయవాత్తేత్తలతోను విస్తృతికంగా వుండే వ్యక్తులతోను కూడిన ఒక శాశ్వతమైన దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తే మంచిదని జనసంఘ నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజపేయీ నేడు సూచన చేశారు.

దర్యాప్తు చేయటానికి తగిన కేసు అని పైకి చూసి చూడగానే వ్యక్తం అవుతున్నట్టుగా యీ బృందం తన పరిశీలన ద్వారా కనుగొని లేక్కి చెప్పే వక్తంలో, దర్యాప్తు కమీషను చట్టం ప్రకారం, ఆ కేసుకు దర్యాప్తు చేయించాలి అని ఎత్తిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు.

గోధుమ సేకరణ ధరను క్వింటాలు 1 కి రు. 105 నిర్ణయించటం ఆయన వ్యతిరేకిస్తూ, అంత తక్కువ రేటుకి ప్రభుత్వానికి లేవీ చెల్లించజాలమని రైతులు నిరాకరించటం వారి హక్కు అన్నారు. ఇందులో బలప్రయోగం జరిగేయదల రైతులు ప్రతిఘటింపగలరన్నారు.

దేశాన్నంతనీ ఒకే అహార మండలంగా చేయటం తమకి అభిమతమనీ, ఆహార ధాన్యాల రవాణాకు ఆటంకాలన్నీతొలగించాలని వివిధ వస్తువుల ధరల స్థిరీకరణకి యిదొహదం చేయటం మాత్రమే గాక, అన్నీ మార్కెట్‌లో అందరికీ లభ్యం అవటానికి కూడా వీలవుతుంది రాబట్టి ఆ విధంగా దేశాన్ని ఏక ఆహారమండలంగా చేయాలన్నారు. ఇక ప్రతిపక్షాల సంయుక్త పక్షం (ఫెడరల్ పార్టీ)ఏర్పాటు ప్రయత్నప్రస్తావించి అది వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పుంచుకొని పొగుతున్నదనీ, గుజరాత్ ఎన్నికలలో దానికి నిమిత్తం లేదనీ పేర్కొన్నారు. కాంగ్రెసుకు వ్యతిరేకంగా జనసంఘటన ఏర్పడే సూచన తమకు కనిపిస్తుందని, అయితే సాధ్యమయినన్ని ఎక్కువ నియోజక వర్గాలలో కాంగ్రెసుకు ముఖాముఖి పోటీ ఏర్పాటు చేయటానికి మాత్రం ప్రయత్నాలు సాధ్యమయిన మేరకు జరుగగలవని అన్నారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: దక్షిణ మధ్య రైల్వేలో లాడి, అనకాపల్లి స్టేషనులమధ్య రైల్వేవంతెనకు సమీపంగా 28 నాలు బాంబులు మార్చి 28 న కనిపించాయని రైల్వే ఉపమంత్రి శ్రీ భూటాసింగ్ లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో చెప్పారు.

## వేలాది ఆహారధాన్యం బస్తాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: దక్షిణ రైల్వేలోని వివిధ రైల్వే స్టేషనులలో 122706 బస్తాల ఆహార ధాన్యాలు 1975 మార్చి 22 నాటికి విడుదల కాకుండాఉండి పోయాయని లోక్‌సభలో రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బుటాసింగ్ లిఖితపూర్వక సమాధానంలో చెప్పారు.

దక్షిణ రైల్వేవారు యీ విషయాన్ని తమిళనాడు ప్రభుత్వానికి తెలియజేశారు.

ఆహార ధాన్యాలు పెద్ద ఎత్తున రావడం, నిలువలు చేయడానికి తగినంతవసతి లేక పోవడం, బ్యాంకుల ద్వారా పంపే రసీదులు అభ్యంతరపోవడం, వరసతి స్తంభనవల్ల బ్యాంకులు డబ్బు చెల్లించనిదే రసీదులు భద్రపరిచేటట్టు కారణాలవల్ల వరకు పార్టీలు తీసుకోలేకపోతున్నారు.

## మాడూరి సమస్య

### ములుగుండము సమస్య

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా వూరికి కొరాయిలు దేశారు కాని లని నమిరాదాటంలేదు. ఒక దిగుడు బావి మాత్రమే ఉంది. దేనిలో నీటి కొరత అధికంగా ఉంటుంది.

బి. పరిసిరెడ్డి, జె. రామిరెడ్డి, కుమారుడు, ములుగుండము పోస్టు, వయా కడివెళ్ల, కర్నూలుజిల్లా.

### సిరసపల్లి వీధి దీపాలు

కరెంటు వచ్చి 3 సంవత్సరాలయింది. కాని మాకు వీధి దీపాలు లేవు.

పాలమరిసెట్టి అప్పారావు, రాము నాయుడుకుమారుడు, సిరసపల్లి, తోటాడ పోస్టు, అనకాపల్లి తాలూకా, విశాఖపట్నం జిల్లా.

### పుదూరు సమస్య

మాదూరి బడికి భవనంలేదు. అద్దెగా ప్రయంతరి బడికి గ్రామం వచ్చి మాత్రం 15 సంవత్సరాలు అయింది.

బి. నారాయణయ్య, పుదూరు పోస్టు, వయా నాయుడుపేట, నెల్లూరుజిల్లా.

## కాశ్మీరులో మరో 11 మంది కొత్త మంత్రులు

జమ్ము, ఏప్రిల్ 23: షేక్ అబ్దుల్లా నాయకత్వానగల జమ్ముకశ్మీర్ మంత్రివర్గంలో కొత్త గా 11 మంది సహాయ మంత్రులు చేరబోతున్నారు. 11 మంది సహాయ మంత్రుల జాబితాలో ప్రముఖ స్వీకారం చేస్తారు. వీరిలో అల్పులు కాంగ్రెసు పార్టీకి చెందినవారు స్వతంత్రులు వెంటనికలు చేసినవారు. ఒకరు ఇండిపెండెంటు.

## పి. సి. సి. అధ్యక్ష పదవికి శ్రీ తోట రామస్వామి

(1 వ పేజీ తరువాయి)

అధ్యక్ష పదవికి అభ్యర్థిని బలపర్చే విషయమ్మీద ఆ రెండు వర్గాలవారు పట్టుదలగా వుండి, నిదానిస్తుడు అయిన శ్రీ తోట రామస్వామి పేరు విషయంలో మాత్రమే ఏకాభిప్రాయానికి వచ్చారని తెలుస్తున్నది.

ఇంతకుముందు ఇదివరకు రాష్ట్ర మంత్రిగా పనిచేసి ఇప్పుడు రాజ్యసభ సభ్యుడయిన ఒకరిని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా నియమించాలని శ్రీ బ్రహ్మానంద రెడ్డి వర్గం సూచించగా శ్రీ నరసింహారావు వర్గంవారు అభ్యంతరము చెప్పినట్లు ఆ తరువాత ఇరువర్గాలవారు శ్రీ రామస్వామి పేరును ఆమోదించినట్లుగా తెలుస్తున్నది.

శ్రీ రామస్వామి ఢిల్లీలో ఉండగా ప్రధాని శ్రీమతి గాంధిని గాని, కాంగ్రెసు అధ్యక్షురాలిని గాని కలుసుకోలేదు. రెవు ఉదయం శ్రీ రామస్వామి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొంటారు. అయన రేపు సాయంత్రం అయిన స్వగ్రామానికి బయలుదేరుతారు.

ఆంధ్రపత్రిక ప్రతినిధి నేడు శ్రీ రామస్వామిని కలుసుకుని ప్రశ్నించగా ఢిల్లీ వచ్చి చాలాకాలమయింది కాబట్టి స్నేహితులను చూడదానికి వచ్చామనీ, రేపు ఆంధ్రప్రదేశ్ ఎం. పి. లను కలుసుకుంటామనీ చెప్పారు.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ నరసింహారావు నిన్న సాయంత్రం ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకున్నారు. ఆవిడతో రాష్ట్ర కాంగ్రెసు విషయాలను గూర్చి శ్రీ నరసింహారావు చర్చించినట్లు తెలుస్తున్నది.

## శాంతి చర్చలకు సైగాన్ ప్రభుత్వ సూచన: పి. ఆర్. జి. తిరస్కృతి

సైగాన్, ఏప్రిల్ 23: శాంతి చర్చలు జరపడానికి సంసిద్ధతను తెలియజేస్తూ సైగాన్ ప్రభుత్వం కొత్తగా చేసిన సూచనను పి.ఆర్.జి. విదేశాంగ విప్లవ ప్రభుత్వం వెంటనే తిరస్కరించింది. బెదిరింపు బాంబులు రాజధాని నగరం పైన కుమ్మరిస్తున్నాయి.

సైగాన్‌కు ఇరవై ప్రాంతాలలో సంబంధం లేకుండా చేసే ప్రభుత్వంతో తరచుగా పన్నుతున్న బెదిరింపు ఎత్తివేయడానికి ఒకవేళ కమ్యూనిస్టులు తమ ఆధీనంలో వున్న ఖైదీలను విడుదల చేయటం కనీసం ఇదివరకు సైగాన్ సైనికాధికారులు తెలిపారు.

విదేశీ రాయబారి కార్యాలయాలలో రహస్య పత్రాలు తగులబెట్టబడుతున్నందువల్ల ఆ కాలంలో పొగలు క్రమ్ముకుంటున్నాయనీ, నగరంలో నిప్పుపూతో కూడిన వాతావరణం నెలకొన్నదనీ రాయబార వర్గాలవారు తెలిపారు.

దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వంతో శాంతి సంభాషణలు జరుపడానికి సైగాన్ ప్రభుత్వం తన సంసిద్ధత తెలిపింది.

అధికారంలో పాలు ఎంచుకోడానికి కూడా పి. ఆర్. జి. కి అవకాశమివ్వగలనని సైగాన్ ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది.

కొత్త అధ్యక్షుడు ట్రాన్‌వాన్‌హువాంగ్ తన మంత్రివర్గాన్ని పూర్తిగా మార్చివేసి, సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు, శాంతి సాధన కృషికి దోహదం చేయగలరని తెలుస్తున్నది.

తన కొత్త మంత్రివర్గంలోకి కమ్యూనిస్టులేతర ప్రతిపక్షాలనుంచి అధ్యక్షుడు ట్రాన్‌వాన్‌హువాంగ్ తీసుకోగలరని పేర్కొనబడింది.

మరి 48 గంటలలో కొత్త మంత్రి వర్గం ఏర్పడగలదని భావిస్తున్నారు. పి. ఆర్. జి. తో ఈ మంత్రివర్గం శాంతి సంభాషణలు ప్రారంభిస్తుంది.

ఇదిలావుండగా బిన్‌థువాన్ రాష్ట్రం నిన్న పూర్తిగా విమోచన దళాల వశమైందని సమాచారం చేరింది. సైగాన్ తూర్పుగా సముద్ర తీరాన ఈ రాష్ట్రం వున్నది. దిని రాజధాని అయిన హోమ్‌టాన్ కూడా విమోచన దళాల వశమైంది. ఈ నగరంలోని సైగాన్ ప్రభుత్వ దళాలు నిన్న రాత్రి వాకలో పారిపోయాయి.

### అత్యవసర పరిస్థితి రద్దుకు మార్క్సిస్టుపార్టీ ఆందోళన

కలకత్తా, ఏప్రిల్ 23: అత్యవసర పరిస్థితి, రోజుకూలి పెరుగుదలను, అంతరంగిక భద్రతా చట్టాన్ని ఎత్తివేయాలని డాంగే ఒకవేపు కార్మికులు రైతులను సంఘటితం చేస్తూ ప్రజాసంస్థలు, రాజకీయ పక్షాలను మార్క్సిస్టు పార్టీ కేంద్ర కమిటీ కోరింది.

విదేశాలనుంచి దేశానికి ముప్పు ఏర్పడ నున్నప్పుడు అత్యవసర పరిస్థితి ఎత్తివేయాలన్న కోర్కెను తిరస్కరించడం పట్టు ఒక తీర్మానంలో పీరు నిరసన తెలిపారు.

నిరుద్యోగులలో విద్యార్హత చర్యల ధోరణి కనిపించినంతమాత్రాన ప్రాథమిక హక్కులను తొలగించే పక్షంలో, ఈ ప్రాథమిక హక్కులను అర్థంలేదని మార్క్సిస్టు పార్టీ తన తీర్మానంలో పేర్కొన్నది.

## చిత్ర విచిత్రం

### హిప్పీలపాట ఖర్చు లక్ష!

కర్నూలు జిల్లా నన్నూరు గ్రామానికి చెందిన ఎం. సుబ్రహ్మణ్యం అనబడే సిద్ధప్పగారు యిటీవల అయిన లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి చిత్రీకరించారు.

ముప్పైమంది రహస్యమందిరంలోను, వారి లక్ష్యము చర్యలు బాహాటం చెయ్యడం కోసం హిప్పీ హిప్పీలుగా హిప్పీ వేషాలతో



తమ రూపాలను మార్చుకొని, అనుకున్న విధంగా చెన్నారు.

డాక్టర్ నారాయణరెడ్డి రాసిన: "హరిహరోం హరిహరోం! హరిహరోం!

ఎవరో నీవు
ఎవరో నేను
అంత మాయరా" అంటూ

హిప్పీ సిద్ధాంత వేదాంతాన్ని విపులీకరిస్తూ, వివరించిన ప్రేమజంట చూడ ముచ్చటగా ఉన్నదికదూ!

హిప్పీ చిత్రంలో కృష్ణ, విజయ సర్వోత్తమ ఉదాత్తి సంగీతం సమకూర్చి నవచిత్రా ఎంటర్‌ప్రైజెస్ వారి "రక్త సంబంధాలు" వర్ణ చిత్రంలో చూడొచ్చు.

## రాశిఫలం

24–4–1975 గురువారం

శుక్ల సం. 1897 వైశాఖ మాసం 4

★ మేషం:— ఇతరుల నిమిత్తం మీరు శ్రమపడవలసి వస్తుంది. వైద్యకార్యాలు సరవేరతాయి.

★ వృషభం:— వ్యాపారంలో మారనవాకాశాలు లభిస్తాయి. విద్య వైజ్ఞానిక రంగంలో మీ కృషి రాణిస్తుంది.

★ మిథునం:— ఆర్థిక వ్యవహారాల్లో మెగ మాటాలు తగవు సాటివారితో గౌరవం లభిస్తుంది

★ కర్కాటకం:— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు జాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

★ సింహం:— ప్రయాణం గల పరిచయాలు ఏర్పడతాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ కన్య:— వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు.

★ తుల:— లాభం రావలసిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. మీ రాబడులు వస్తువులు పోవచ్చును.

★ వృశ్చికం:— రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్య వైజ్ఞానిక రంగంలో ఖ్యాతి లభిస్తుంది.

★ ధనుస్సు:— ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. బంధుమిత్రులను కలుసుకుంటారు. పుణ్యకార్యాలు చేస్తారు

★ మకరం:— సంతోషకరమైన వార్తలు వింటారు. ఆరోగ్యం బాగుంటుంది విరోధ కాలక్షేపాల్లో పాల్గొంటారు

★ కుంభం:— మీ ప్రయత్నాలు అటంకాలు వస్తాయి. ఆందోళనకు గురికాగలరు.

★ మీనం:— కుటుంబ వ్యవహారాలు జాగుంటాయి. విరోధ కాలక్షేపాల్లో పాల్గొంటారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

— మహేష్

## సంక్షిప్త వార్తలు

### అమలాపురం

అమలాపురం స్టేట్ బ్యాంకు కార్యాలయాన్ని కొత్త భవనంలోకి మార్చిన సందర్భంగా అమలాపురం వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ కె. సి. హెచ్. వెంకటరత్నం ప్రారంభోత్సవం జరిపారు.

అమలాపురం సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. కుక్కుటేశ్వరరావు సెంట్రల్ ఎక్సైజ్‌కు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ బి. రామకృష్ణరాజు సేవ్ డిపాజిట్ లాకరులను ప్రారంభించారు.

బ్యాంకు మేనేజరు శ్రీ ఎం. కె. జమాన్ స్వాగతం చెప్పారు. శ్రీ కరా సుబ్బారావు సభ్యులు పలికారు. శ్రీ కె. సి. హెచ్. వెంకటరత్నం, శ్రీ కుక్కుటేశ్వరరావు, కె. వి. వి. సత్యనారాయణ ప్రసంగించారు.

శ్రీ వి. వి. వి. సత్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

### చిలకలూరిపేట

ఇక్కడి రోటరీ క్లబ్బు నూతన కార్యనిర్వాహక వర్గంగా ఈ దిగువవారు ఎన్నికైనారు. అధ్యక్షుడు ఎం. రామకృష్ణయ్య, ఉపాధ్యక్షుడు డాక్టరు పి. జనార్దనరావు కార్యదర్శి వీరనాథరావు, సంయుక్త కార్యదర్శి ఆర్. ఎ. పున్నారావు డైరక్టర్లు కె. కొండారావు, ఎస్. గురవయ్య, కె. కృష్ణారావు, డాక్టరు కె. రాజరత్నం పార్టుమెంట్ ఆర్మ్స్ : ఆర్. ఎస్. పున్నారావు ఎక్స్ ఫీషియో (డైరెక్టర్) డాక్టర్ పి. శ్రీరామ మూర్తి.

### తణుకు

తణుకు న్యాయవాదుల సంఘ సమావేశంలో ఈ దిగువవారు కార్యనిర్వాహక వర్గంగా ఎన్నికైనారు. అధ్యక్షుడు : శ్రీ ఎస్. ఎస్. ప్రకాశరావు, కార్యదర్శి శ్రీ కె. వి. ఆర్. సోమయాజులు, సంయుక్త కార్యదర్శి శ్రీ మాచవరపు వెంకటరెడ్డి.

### పెద్దాపురం

ఉగాది రోజున పెద్దాపురం విద్యాసమితి కార్యనిర్వాహక వర్గముగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అధ్యక్షులు : శ్రీ డాంగాండ సుబ్బారాయుడుగారు (మూర్తి గారు) అధ్యక్షులు : శ్రీ దుర్గా వెంకటేశ్వరరావు గారు ఉపాధ్యక్షులు : శ్రీ తోట గోపాలరావు కార్యదర్శి : శ్రీ శ్రీ యిసుకపల్లి వీరభద్రరావు సహాయ కార్యదర్శి : శ్రీ బలి ఆప్పారావు కోశాధికారి శ్రీ నేలంటి జగన్నాథరావు కన్వీనరు శ్రీ చిల్లా కృష్ణారావు, శ్రీ బొమ్మన చక్రపాణి రావు అర్కైవరు శ్రీ బుడతా నారాయణ మూర్తి ఎడిటర్ శ్రీ దాగర అంధయ్య కార్యవర్గ సభ్యులు : శ్రీ బలా వెంకటకూర్మారావు శ్రీ అల రాజా లక్ష్మీపతి శ్రీ అప్పల నాయుడు మోహనరావు శ్రీ సూర్యా ఒబులయ్య శ్రీ బద్దు జనార్దనరావు.

(2 వ కాలం తరువాయి)

ముఖ్యంగా లభించింది. ప్రస్తుతం ఎలక్ట్రిసిటీ ప్రకారం 115 మెగావాట్లు తగ్గుతుంది. ఇక ప్రస్తుతానికి ఇ. 1827 లక్షలు ఖర్చయింది.

మాచ్‌ఖండ్ రిజర్వాయరులోకి తగినంత నీరు పారక నివడానికి గల కారణాలు విచారించడానికి ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వాల పక్షాన వరోక ప్రతినిధి కేంద్ర జలవిద్యుత్ సంస్థ పక్షాన ఒక ప్రతినిధితో త్రిపక్ష సంఘాన్ని నియమించాలని కంట్రోలు బోర్డు తీర్మానించింది. అలాగే, రిజర్వాయరులో మనికి నీటి నిర్మాణం కోసం దర్యాప్తు జరపాలని నిర్ణయం జరిగింది.

## బాలకాండం

యామినీల పద్మనాభస్వామి

### 21వ సర్గ

తానివాస్త్రాణి వేత్స్యేష
యథవ తుష్కశికాత్మజః
అపూర్వాణాం చ జగతో
జ్ఞో భూయస్తు ధర్మవిత్ 18

ఆ వేటు అస్త్రాలూ ఉన్నవి తన్నుకు ఈ మహానుభావునికి వచ్చాయి. అంతే కాదు, వాటిని ఆధారంగా చేసుకుని క్రొత్త అస్త్రాలు కూడా యీ అస్త్రవేత్త కనిపెట్టగలడు.

తేనాస్య మతిమత్యస్య
భర్తృజన్యస్య మహాత్మనః
వక్షింద దస్త్రవిదిదం
భూతం భవ్యంగ రాఘవ! 19

అంటాడు విశ్వామిత్రుడు. లవాటి ఈ మహాత్ముడే అస్త్రవిద్యా విషయములో తెలియనిదే లేదు. ఇదివరకు దర్శనమునకే అంతా తెలుసును. క్రొత్తది సృష్టించాలంటే ఆ సృష్టి దమ్యం ఘాయకుకే తెలుసును. ఇది అందరికీ సాధ్యం కాదు.

ఏవం బ్రువ్యా మహా తేజా
విశ్వామిత్రో మహాయశాః
న రామ గమనే రాజన్!
సంశయం గంతు మర్హసి 20

విశ్వామిత్రుడు అంటే రాజా ఉన్నవుడు గాని సమర్థి అయినకానీ సమాధానము కాదు. ఇంకా బలపర్చవలసినదీ అత్యుక్తి, దయచేసి శాంతపడవలసినది కదలాలి. మరుక రాజా! విశ్వామిత్రులవారి రాముణ్ణి గురించి అడిగితే సందేహించకుండా కేటు.

తేషాం నిగ్రహణే శక్తః
సురాణా మపి సర్వశః
తవ పుత్ర హితార్థాయ
త్వాముపేత్యాహ యాచనే 21

ఈ మహాత్ముడు ఆ రాక్షసులను అడ్డగించడానికి తన్నుకు సహాయం కోసం నువ్వాడుకోకు. నీ కొడుకుకు అన్ని విధాలా మేలు చేయ్యాలని సంకల్పముతో వచ్చి నిన్ను ఇలా కోరుతున్నాడని సంశయం అంగీకరించు. రాముణ్ణి పంపించు. నీవూలు నిజంగా!

ఇతి మునే వచనం త్రిదశాధిపో
రఘువృషాభిధ్రు మనోజ్ఞ భాషణం
మనసి సంచింత్య రఘూత్మజ
మనుజ సంచరణాయ రఘుప్రభ 22

ప్రతియతశాసుకుశాత్మజాయాయుధ్యా
ప్రదాత్మ మహాత్మ మహాత్మ సర్వ
జ్ఞాత్మ సమస్త తేజ సమ్మత్తి
తత్పరుడు కంటకోటి పరిమాణుడు పాం
దాడు. అతని శరీరం అంతా అవోక విధ
మైన కాంతితో కలకలలాడింది. విశ్వా
మిత్రుని వెంట కొడుకుని పంపేశాడు
మనసా మన్నించాడు. . .

ఇది 21వ సర్గ

(సశేషం)

## "పేరు నమోదు"

ఆర్యా, ప్రస్తుతం ప్రతి జిల్లాలోను అన్ని ప్రాంతములందు, ఎవరికి వారు స్వయంగా తమ జిల్లా ముఖ్య కేంద్రంలో ఉన్న ఎంప్లాయిమెంటు ఎక్చేంజిని దర్శించి అందు తమ పేరును "నమోదు" (రిజిస్ట్రేషన్) చేయించుకొనుచుండుట, పదవులకు కీలకమయిన తెలిసినదే.

కాని ఈ సుధ కొంతమంది ఎంప్లాయిమెంటు ఎక్చేంజికి వెళ్లకుండానే, "పేరు నమోదు"కి సంబంధించిన దర

## అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి, మచిలీపట్నం
## టెండరు నోటీసు

మచిలీపట్నం అగ్రికల్చరల్ మార్కెట్‌కమిటీ దూద్లలో ఈ దిగువ సమాచారంచిన పనులు చేయుటకు వేరువేరు సీలుచేసిన టెండర్లు పి. డబ్ల్యు. డి., అర్ అండ్ బి, పబ్లికేషన్లు జిల్లాపరిషత్తు కంట్రాక్టర్ల నుండి తేది 24—5—74 మధ్యాహ్నం 2 గంటలవరకు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ సెక్రటరీ వారిచేగాని వారిలనుమతి పొందినవారిచేగాని మార్కెట్ కమిటీ కార్యాలయంవద్ద తీసుకొనబడును. ఆరోజున 3 గంటలకు సదరు టెండర్లు అప్పటికి హాజరైయుండు టెండరుదార్లు లేకవారి ఏజంట్లు సమక్షమున తెరువబడును.

| క్ర. సం. | పని వివరము | అంచనావేయు మొత్తము | ధరావత్తు | కంట్రాక్టు పూర్తి అగుటకు కేటాయించిన కాలము | టెండరు ఫారము వెల | టెండర్ల స్వీకరణ తేదీ |
|---|---|---|---|---|---|---|
| | అగ్రికల్చరల్ మార్కెట్ యార్డు(మచిలీపట్నం) | టా. | | | | టా. |
| 1. | ఉత్పత్తులు నైపుణ్య గోడుకట్టుటకు. | 27000/- | 4నెలలు | 675/- | అన్యూపు | 20 |
| 2. | డబ్ల్యు. బి. యు. 'B' రోడ్డుగోడలు | 43000/- | 6నెలలు | 1075/- | | 20 |

టెండరు నెమ్మాలు తేది 19—5—75 నుండి 22—5—75 వరకు పని దినాలలో సమ్ము చెల్లించి అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ కచేరీలో పనిచేయు ఆఫీసు వేళలలో మరియు 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పొందవచ్చును. టెండరు నెమ్మాలు పొందుటకు ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

మిగతా వివరములకు పై కార్యాలయము ఎరిచేయు కాలములో తెలుసుకొనవలెను.

(సం.) జి.వి. సున్నయ్యశెట్టి. (సం) యం. ఎ. రహీం.
చైర్మన్ సెక్రటరీ.

## ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
## టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు పి డబ్ల్యు డి యందు రిజిస్టరయిన కంట్రాక్టరు మరియు పేరుగల పరభములనుండి సీలువేసిన టెండర్లను యీక్రింది సంతకపు దారునికి కోరబడుచున్నవి.

| పనుల నెంబరు | పని పేరు | సుమారు ఖరీదు | ధరావత్తు సొమ్ము(పని విలువలో 2 శాతం) | టెండరు ఫారం ఖరీదు | పని పూర్తికి గడువు. |
|---|---|---|---|---|---|
| 1. | డబ్ల్యు. బి. ఎం. రోడ్డు వేయుట: మెయిన్ హాస్పిటల్‌నకు రోడ్డు. (బి) డాక్టర్ బసవయ్య హాస్పిటల్ వద్ద గల జంక్షన్ నుండి రామాటాకీస్ మార్గమున బిర్రిసిట్‌కు రోడ్. (సి) రామవరమునందలి సొసైటీ ఆఫీసు భవనము నుండి పాత డిస్పెన్సరీ మరియు స్పెషల్ "ఎ" క్వార్ నివాసముల ద్వారా సెమీ డిటాచ్‌డ్ బి 2 నివాసములకు రోడ్. (డి) బాబూ మోటారు మెకానికల్‌షెడ్ వద్ద గల పెద్ద రోడ్ జంక్షన్ నుండి చిన్నబజారు కొత్తగూడెం (కాయగూరల మార్కెట్ రోడ్) మీదుగా గణేశ్ దేవాలయమునకు రోడ్. (ఇ) రామభజన్‌మందిరంవద్దగల జంక్షన్‌నుండి నెం1టవుసుపోలీస్‌స్టేషన్ ద్వారా హెడ్ ఆఫీసువద్దగల జంక్షన్ వరకు రోడ్. | రూ. 2,78,000 | రూ. 5550 | రూ. 21 | పర్సెంటేజి పద్ధతి పని పూర్తి అగునంత వరకు 6 నెలలు |
| 2. | 02 ఎం.ఎం. మందంగల షెల్ క్రిటింగు యేర్పాటు చేయుట:— (ఎ) నెం.3 టవును పోలీస్‌స్టేషన్‌నుండి మెయిన్ బజారు మీదుగా గణేశ్ దేవాలయమునకు రోడ్. (బి) బాబూ మోటారు మెకానికల్‌షెడ్ వద్ద గల సి. సి. రోడ్ జంక్షన్ నుండి చిన్న బజారు కాయగూరల మార్కెట్ రోడ్ మార్గము మీదుగా గణేశ్ దేవాలయము వరకు రోడ్. | | | | | |
| 3. | డబ్ల్యు బి. ఎం రోడ్ గ్రేడింగ్ చేయుట:— (ఎ) రామవరం వద్ద గల బస్ స్టాండ్ నుండి సొసైటీ ఆఫీసు భవనము వరకు లక్ష్మీలాడ్జ్ మీదుగా నెం: 2 పార్కునకు రోడ్. | | | | | |

1. టెండర్లు తేది 16—5—75 వరకు అందుకొనబడును.
2. కొత్తగూడెమునందు తేది 17—5—75 మ. 12 గంటల వరకు టెండర్లు తెరువబడును.,
3. టెండరు ఫారములు కావలసినవారు వానిని డిప్యూటీ చీఫ్ ఇంజనీరు(సివిల్) ది ఎస్.సి. కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ పి. ఒ. నుండి పని దినములలో యేనాడైనా కూడా మరియు పని గంటలలో ఆఫీసు ఉదయం 7 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్సు(పి)వారినుండి. టెండరు ఫారము ఖరీదు చెల్లించి పొందిన రశీదు దాఖలు చేసి తేది 21—5—75 వరకు పొందవచ్చును.
4. ఈ టెండరునకు సంబంధించిన డిపాజిట్ సొమ్ము డిప్యూటి కంట్రోలర్ ఆఫ్ అకౌంట్సు (పి) కొత్తగూడెం కాలరీస్‌వారి ఆఫీసునందు చేరునుగా నేక గవర్నమెంట్ సెక్యూరిటీస్ (ఎస్.సి. కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ వారికి చెల్లించబడుచున్నవి యుండాలి చేసి యుండవలెను. ది ఎర్నెస్ట్ డిపాజిట్ సొమ్ము లేక సెక్యూరిటీలు, టెండరునకు జతపర్చి, టెండరుగల నీలు వేసిన కవరునందు సదరు విషయము తెలియజేయవలెను అటు చేయనిచో టెండరు నిరర్థకమైనదిగా భావింపబడదు. నిబ్బరయున్న టెండర్లకింద ఎర్నెస్ట్ సొమ్ము సరుకు బాటు చేసికొనుటకు అభ్యర్థనలు లంగీకరించబడవు.
5. కాంట్రాక్టుయొక్క బిడ్ కండిషన్ నంబరు 24 వ నెంబరు క్లాజునకు మినహాయింపుగా కంట్రాక్టర్లు గనునికకు లేవదమైనవి. మరియు వారియొక్క నివాసికకు సొంతగా రోడ్లు అండ్ డెవలప్‌మెంటు ప్రాంతములను వర్తించే మినిమం వేజస్ చట్టము ప్రకారము కొత్త రేట్లు తెలుపబడియున్న అనెక్చర్ "ఎ" గుర్తింపు తెలుపబడినది.( రెండు ప్రాంతములకు తమ రేట్లు సరిగాలేని కంట్రాక్టర్లు, డెవలప్‌మెంటు ప్రాంతములకు తమ రేట్లు చెందినట్లుగా దానిని కోట్ చేయవలెను. మరియు యీ పని నిమిత్తము యేరియాకు చెందినట్లయిన కంట్రాక్టరు యీ పనిని ఎంత లకర కాలములో పని చేయుటకు కూడా కోట్ చేయవలెను. )
6. పి నిబంధనములను తెలుపకుండా యీ క్రింది సంతకపుదారు యే టెండర్లైనా పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించు లేక యే టెండర్లను నిరాకరించు లేక అన్ని టెండర్లను నిరాకరించు అధికారమును రిజర్వు చేసికొని యున్నారు.
7. కంట్రాక్టర్లు తమ పేర్లను ఎస్. పి. కంపెనీ లిమిటెడ్‌నందు రిజిస్టరు చేసికొనవలెను ఇందుకై టెండర్లను, టెండరు షెడ్యూలునందు జతపర్చిన రిజిస్ట్రేషన్ ఫారమును భర్తీచేసి, దానిని టెండరునకు జతపర్చి పంపవలెను.

జనరల్ మేనేజరు,
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
పి. ఒ. కొత్తగూడెం కాలరీస్, ఖమ్మం జిల్లా.

7 ADVT 75 76



అమ్మబడును

అన్ని రకములైన మరియు సైజులలో పక్కుపేపర్లు, ప్రింటింగ్ ప్రెస్, పాత మిల్లులు యంత్రములు అమ్మబడును. వెంటనే సరఫరా ఇవ్వబడును. వాటుదాల కొనుగోలు పర్చుటకు కూడ గలదు. MODI, 28/E, Post Office Street, Madras-1

ప్రకటన

యువకులారా! స్త్రీ, ఏ లక్ష్యం జరిగినా స్త్రీపే ప్రేరేపిత చూపులోని సంఘం. ప్రతి లక్ష్యానికు ఆధారాన్నే జయపథి లాగుతుంది సమాజం. అనాదినుండి స్త్రీ కాలంలో స్త్రీకి స్థానం జరిగింది. అంతర్జాతీయమహిళాసంవత్సరంగా పరిగణింపబడుచున్న ఈ సంవత్సరంలో ఆత్మగౌరవమునకు 'యువగళుగాళ్లోస్త్రీ' ఉపేక్ష ప్రకటనలు అమ్మబడవని, పి.వి.1583, సికింద్రాబాద్—500003.

కావలెను

సమితా మూవీస్ వారికి వారు నిర్మించబోవు తెలుగు చిత్రములకు నిర్వహణ అంబిమా మరియు ఆకర్షణ గల పాటలు కావలసియున్నారు. వివరములకు: సమితా మూవీస్, సమితా నివాస్ 1—11—112—2, శ్యామలాల్ బిల్డింగ్స్, బేగంపేట, హైదరాబాద్ (పి. పి.

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు
నం. 2—75—76
(నం. 60—35—3—67)

1. టెండరునకు జతపరచిన షెడ్యూలు యొక్క అవసరముల ప్రకారము కావలికాలపు ఉడుపుల దాదాపుగా 3,00,000 (ప్లస్ లేక—15 శాతం) కుట్టుటకు సుస్థిరములు. పని స్వభావము నుండి సీలు వేసిన టెండర్లు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, దక్షిణ మధ్యరైల్వే సికింద్రాబాదు వారి చేత కోరబడుచున్నవి. కటింగు చేయబడిన వస్త్రము మరియు అవసరమైన ఇతర హంగులు దారము మినహా పట్టిన మధ్య రైల్వే వారిచే యివ్వబడును. కావలసిన ఉడుపుల వివరములలో గల టెండరు పత్రములు పొందగోరువారు పోస్టు ఖర్చుకై రు. 10 వంతున ఆఫీసు పనివేళలు వేళలో తేది 2—5—1975 తరువాత, కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ యొక్క పర్సనల్ డిపార్టుమెంటు నుండి పొందవచ్చును.
2. డిపాజిట్ చేయవలసిన ధరావత్తు సొమ్ము రు. 10,000.
3. టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది 23—5—1975 సా. 3 గంటలు. టెండర్లు అదే దినమున సా. 3—30 గంటలకు తెరువబడును.
4. ప్రకటించబడిన టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపగోరువారు రెండు సెట్టు ఒకటికి పోస్టు ఖర్చుల క్రింద రు. 6 అదనముగా టెండరు డాకుమెంటు ఖరీదుతో కూడా చెల్లించవలెను.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు,
దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్.
PUB 60—75—76.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్
ప్రకటన

సెక్రటరీ, స్టేట్‌బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రైనింగ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌వారిచే యీ క్రింద తెలిపిన డిప్లమాలు టెక్నికల్ పరీక్షలు విజయ, గీతం, విజయవాడ, కర్నూలు, హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌నందు గల ప్రభుత్వ సంగీత మరియు నృత్య కళాశాలలయందు 1975 సం. జూన్ నెలలో జరుపబడును.

I కర్ణాటక సంగీతం— గాత్రం, మరియు వాయిద్యము, మృదంగము, హిందూస్థానీ సంగీతం— గాత్రం, తబలా, ఫిరత నాట్యం, కూచిపూడి నాట్యం, మరియు ఎక్స్ నాట్యములయందు సర్టిఫికేటు పరీక్షలు. (ఇదివరలో ఇది సంగీత భూషణ పరీక్ష అని పిలువబడినది.)

II కర్ణాటక సంగీతం— గాత్రం, మరియు వాయిద్యం, మృదంగం, హిందూస్థానీ సంగీతం— గాత్రం, తబలా, కథక్ నాట్యం, కూచిపూడి నాట్యం, కథక్ నాట్యంలోని గవర్నమెంటు డిప్లొమా పరీక్ష. (గతివరలో సంగీత విశారద పరీక్ష అని పిలువబడినది.)

(2) పరీక్షకు హాజరుకావలసిన అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్ణీత ఫారములలో సెక్రటరీ, స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రైనింగ్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి తేది 10.4.75 వరకు, అంతకుముందుగా పంపవలెను. ఆలస్యపు దరఖాస్తు ఫారములు పరిగణనలో ఆయా పరీక్షలకు తేది 10.5.75 వరకు, అంతకుముందుగా పంపవలెను. ఆలస్యప

అమలాపురం మునిసిపాలిటీ

వేలము నోటీసు

12—5—75వ తేది సాయంకాలం సాయంత్రం గం. 4.00లకు నుండి ఈ మున్సిపాలిటీ తాలూకా సెంటర్ మునిసిపల్ ఆఫీసు వద్ద బహిరంగముగా వేలము వేయబడును. వేలము షరతులు వగైరా మునిసిపల్ ఆఫీసు నుండి పొందవచ్చును. పాటలో పాల్గొనువారు రు. 400—00లు— ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును.

(సం.) కె. వెంకటరెడ్డి,
కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు.
అమలాపురం, తేది 19—4—75



ప్రకటన

శ్రీ శంకర సంస్థ, తణుకు, తేది 23—6—75 కనాటి ప్రథమ ప్రారంభము. ధాన్య ప్రవేశ విద్య ప్రవేశ లభించు లలో ప్రవేశము గలదు. విద్య ప్రవేశ విద్యార్థులు భోజన వసతులు కల్పించబడును. తెలుగు వ్యాసములు బోధించబడు భాషా ప్రవేశ లేదా పరీక్షలు I లేక II క్లాసు అధ్యక్షులుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎకరుభాస్తు కార్యదర్శి ఆంధ్ర యూనివర్సిటి, విద్యార్థులు దాతి సుపరిచితులు. దరఖాస్తులు 6.5.75 లోగా చేరవలెను.

సెక్రటరీ & కరస్పాండెంట్



ప్రకటన

కాంతిని జేతన్, గుడివాడ. 1975 సం. జూన్ 15 నుండి పని చేయుటకు ఈడిసిపిన ఉద్యోగములకు ఏప్రిల్ 30వ తేదీ లోపుగా దరఖాస్తు కోరబడుచున్నవి

(1) సర్వరీ నుండి 4 వ తరగతివరకు బోధించుటలో అనుభవమున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు.

(2) 5, 6 తరగతులకు, ఇంగ్లీషు, తెలుగు, లెక్కలు సమర్థవంతముగా బోధించగల్గిన రిక్వైర్డు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు.

(3) 7 వ తరగతినుండి మెట్రిక్ వరకు సమర్థవంతముగా బోధించగల్గిన రిక్వైర్డు B. A., B. Ed. (English and Social studies) సబ్జెక్టు రిక్వైర్డు సీనియర్ తెలుగుపండిట్

అల్లూరి జనవయ్య బి.ఏ.ఎల్.టి., ప్రిన్సిపాల్.



ప్రకటన

తేది 1—5—1975 నుండి 2 చక్రపాములు రేపు 4 చక్రములు ఆటో నాలాగములు అనగా స్కూటర్లు, ఆటో—సైకిళ్లు, కారు, ట్రాక్టర్లు, వగైరాలు నడిపుట నేర్పుట, వల్లకీటు వగైరాలు రైట్ అవగా లైసెన్సు/కండక్టర్ లైసెన్సు పొందగలిగినవారు పోస్టుద్వారా రేటు ఎంచి కాంటాక్టు అయిపోయిన తర్వాత 10రోజులు లేక అందులో భాగములుపరు. 5 వంటిని నడిపించబడినది.

డివిజనల్ సూపరింటెండెంట్.
విజయవాడ



ఊరగాయలకు అమూల్యమైన నూనెలు

అగ్మార్కు కాబడిన

A. S. బ్రాండ్ చాయపప్పు నూనె

మేస్నను బ్రాండ్ నువ్వుల నూనె

ఊరగాయలను మెత్తబడనీయవు. బూజు పట్టనీయవు.
చాలకాలము నిల్వ యుంచును. అమితమగు రుచిని కలుగజేయును
16, 4, 2 Kg ల డబ్బాలలో పేకింగు చేయబడుచున్నవి.
ఇండియన్ గవర్నమెంటువారి అగ్మార్కు సీలును గమనించుకొనుడు.
డిపోలు : ★ డా॥ పుల్లక్కి స్ట్రీటు, తెనాలి Phone: 150
★ 1—3—166 రాజా మొదలియార్ స్ట్రీటు, కలాసిగుడ, సికింద్రాబాద్ Phone 76160
బళ్లారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నిండ్యాల బరంపురం, కలకత్తా, జెంషెడ్‌పూర్‌లలో మా ఏజంట్లు కలరు.
Manufacturers :
అంబటి సుబ్బన్న అండ్ కో, సామర్లకోట.
ఇండియాలోకెల్ల పెద్ద అగ్మార్కు జింజిలి ఆయిలు పేకర్సు.





## నెల్లూరులో గూడ్సు రైలు డ్రయివర్ గార్డు అరెస్టు: బియ్యం దొంగ రవాణా ఫలితం

(స్వకీయ నివేదిక)

నెల్లూరు, ఏప్రిల్ 23 : నెల్లూరు రైల్వే స్టేషన్‌లో గూడ్సురైలులో దాచివుంచబడిన 14 బస్తాల బియ్యాన్ని బిల్లు లేకుండా అరెస్టు శ్రీ టి. రఘువీరరావు తమ సిబ్బంది సాయంతో నిన్నటి సాయంత్రం పట్టుకొన్నారు. గూడ్సురైలులోని 7వ నంబరు వ్యాగన్‌లో దొంగిలించిన ఈ బియ్యాన్ని పోస్టులు దాచి ఉంచబడినట్లు తెలిసింది. నిఘా విభాగం డి. ఎస్. పి. శ్రీ ఆర్. నాగయ్య తమ సిబ్బందితో వెళ్లి గూడ్సు డ్రయివరును, అసిస్టెంట్ డ్రయివర్‌ను, గార్డును అరెస్టు చేశారు. బియ్యాన్ని, గార్డును, 7వ నంబరు వ్యాగన్‌ను వశపరచుకొన్నారు. ఈ వ్యవహారంపై పరిశోధన జరుగుతోంది.

ఈ నెల 19వ తేదీన నెల్లూరు ఎర్రగుంట స్టేషను 40 బస్తాల ధాన్యం దాచి ఉంచబడిన బస్తాలను గుర్తించి అధికారులు స్వాధీనపరచుకొన్నారు. వ్యాగన్ తాళాలు ద్వారా పట్రాయనకు దొంగతనాలు చేస్తున్నట్లు నిర్ధారణ అయింది. పశువులకొరకు అని చెప్పి ఇవ్వబడిన ఎర్రగుంట స్టేషన్ తాళాలు ఎవరివి అనే విషయం తెలియవలసి ఉంది.

## పశ్చిమాసియాపై త్వరలో జెనీవా చర్చలు: ఈజిప్టు, రష్యాల సూచన

మాస్కో, ఏప్రిల్ 23 : పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి సాధ్యమయినంతత్వరలో జెనీవా చర్చలు పునఃప్రారంభం కావాలని సోవియట్ యూనియన్ తీవ్రంగా నిన్న ఒక సంయుక్త ప్రకటనలో సూచించాయి.

ఈజిప్టు నిదేశాంగ మంత్రి ఇస్మాయిల్ ఫాహిమి సోవియట్ యూనియన్‌లో నాలుగు రోజుల పర్యటన అంతరం చేసుకుని ఎం యిక్త ప్రకటనలో జెనీవా చర్చలు తేదీ ఏమీ సూచించబడలేదు. అయితే మే నెలాఖరులోగాని జూన్ ఆరంభంలోగాని ఈ సమావేశం ఒకరోజు ఉభయ పక్షాలకు సమ్మతమని భావించబడుతున్నది.

ఈ విషయంలో రేపటికే పాక్షిక చర్యలు ఇందుకు సంబంధించిన నిర్ణయాలు పశ్చిమాసియాపై జెనీవా మహాసభ పరిధిలో కుదిరే సార్వత్రిక ఒప్పందంలో భాగంగా ఉండాలని ఆ ప్రకటన పేర్కొన్నది.

1967లో ఆక్రమించుకున్న భూభాగాలు నుండి ఇజ్రాయిల్ సేనలు పూర్తిగా వెనుదిరగాలని పాలస్తీనీయన్ శరణార్థులకు రక్షణ కలిగి పాలస్తీనా రాజ్యం ఏర్పాటులో సహా అన్ని దేశాల స్వాతంత్ర్యం అభివృద్ధికి రక్షణ కల్పించగల ఒప్పందాన్ని సాధించాలని ఈ ప్రకటన నొక్కి చెప్పింది.

ఈ సంయుక్త ప్రకటనలో ఉపయోగించిన ఎడబాటుల ప్రాథమిక సంబంధాలలో అధికమైన సౌజన్యాన్ని సూచిస్తున్నదని దయ్యన్ సర్వాలు వారన్నారు. ఇస్మాయిల్‌తో మాస్కో పర్యటన ఈజిప్టు ప్రధాన్య పరస్పర అంగీకారం మైత్రి సంబంధాలను అభివృద్ధిపరిచి మరింతగా సంపాదించగల చర్యగా భావించబడుతోంది.

## మార్కాపురంలో తాలూకా తెలుగు మహాసభలు

మార్కాపురం, ఏప్రిల్ 23 : ప్రపంచ తెలుగు మహాసభలు నందర్భంలో మార్కాపురం తాలూకా స్థాయి సభలు ఇక్కడ జరిగాయి. మునిసిపల్ కమీషనరు శ్రీ కె. ఆంజనేయులు కార్యదర్శిగా ఏర్పాటయిన సంఘం ఆధ్వర్యం ఏర్పాటయిన ఈ సభలను ఆర్. డి. ఒ. శ్రీ ఎం. ఏ అజీజ్ ప్రారంభించారు. శ్రీయుతులు గ్రంథి రఘురామగుప్తా, కె రాజమల్లాచార్య, కె. ఆంజనేయులు, ఏర్వతాచారి పాల్గొన్నారు. ముగింపు సభ శ్రీ కె. విశ్వజ్ఞాచారి అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు వాడేం శేషగిరిరావు, పాలుట్ల సుబ్బరాయకవి, రాయప్రోలు సుబ్బరామయ్య, గ్రంథి రఘురామగుప్తా, కాశావరుల రామకోటిశాస్త్రి, ఎస్. వెంకటేశ్వర్లు, సిహెచ్. రాఘవయ్య, ఎం. ఎస్. శాస్త్రి లను సత్కరించారు. (స్వ. వి.)



ఆ వారంనాడు విడుదల చేయబడిన 'ఆర్యభట' ప్రత్యేక తపాలాబిళ్ళ

## ట్రక్కు బోల్తా: ఏడుగురి మృతి

రాయపూర్, ఏప్రిల్ 23 : భట్టిగ్రామం వద్ద ట్రక్కు బోల్తా కొట్టిన ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు ఎనిమిదిమంది తీవ్రంగా గాయపడ్డారు.

ప్రమాదం జరిగినప్పుడు ట్రక్కులో 40 మంది పనివారు ఉన్నారు. డ్రయివరు ప్రమాదం లేకుండా తప్పుకున్నాడు.


పోలీసు పోయినది

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు

ప్రధాన ఉద్యోగి కమీషనరు శ్రీ చక్రపాణి ఎంతరావు గారిని ఇవ్వబడిన పోలీసు నెం. 12721370 పోలీసు పోయినట్లు నోటీసు ఇవ్వబడినది. రోజు లగాయితు దాని ఆధారం చూపు ఎట్టి అర్జీలను రానిచో మార్కెటింగ్ పోలీసు జారీ చేయగలము.

పి. వి. కె. శాస్త్రి, డివిజనల్ మేనేజర్
హైదరాబాద్, 23—4—75.



వేలం ప్రకటన

పి. సి. సోహన్‌రాజు & కం. పాస్‌ప్రోకర్ నెం. 8/19 బజారువీధి తిరుపతి. కైపెన్స్ నెం. 10 సి. ఆర్ వీరవద్దకు నివసించగలవారందరు పాలుసమర్పించి వారు తీసుకొనిపోని కుదువ సగటున తిరుపతిగిడ్డంగి వీధి నెం 3 4.120 మిద్దెపై న 9-5-75తేదీ ఉదయం 10గంటల నుండి నాచేవేహిరంగముగా యేలంచేయబడును.

నటకల శ్రీరాములుశెట్టి
ప్రభుత్వం అనుమతించిన యేలందారు
నెం. 12.6 144. బజారువీధి, చిత్తూరు.



ఏజెంట్లు కావలెను

క్రింది వూళ్ళలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్రవారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై నిర్వహించుటకు సబ్ ఏజెంట్లు కావలెను.

| ఊరు | జిల్లా |
|---|---|
| పిఠాపురం | తూర్పుగోదావరి |
| కిర్లంపూడి | " |
| కేసనపల్లి | " |
| పూడిలంక | " |
| పిఠాపురం | " |

మేనేజర్, ఆంధ్రపత్రిక






ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
యాత్రికశాఖ, హైద్రాబాదు

నాగార్జునసాగర్‌ను దర్శించే యాత్రికుల ఒత్తిడిని తట్టుకొనేందుకు అర్హత కలిగిన, శిక్షణపొందిన 'గైడ్'లు లేనందువల్ల పట్టభద్రులైన వారికి నాగార్జునసాగర్‌లో ఒక వారం రోజులపాటు 'గైడ్'ల శిక్షణను ఏర్పాటు చేయ తలపెట్టబడింది. శిక్షణ తదనంతరం ఒక పరీక్ష నిర్వహించబడి, పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సర్టిఫికేట్లు ఇవ్వబడతాయి. 'గైడ్' సౌకర్యం కోరే యాత్రికుల నిమిత్తం శిక్షణలో ఉత్తీర్ణులైన విద్యార్థులు నాగార్జునసాగర్‌లో పని చేయవలసి ఉంటుంది. శిక్షణ పొందిన 'గైడ్'లకు శాఖ ఉద్యోగానికి విధిగా గ్యారంటీ ఇవ్వరు. అయితే 'గైడ్'గా పనిచేయగిందుబాటు యాత్రికులు ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారం 'గైడ్'లకు డబ్బు చెల్లించెదరు. పైన తెలిపిన శిక్షణ పొందగోరు అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ క్రింద పేర్కొన్న వివరాలతో 30.4.75 వ తేదీకి గాని అంతకు ముందుగా గాని ఈ శాఖకు పంపవలెను.

1. పూర్తిపేరు.....
2. తండ్రిపేరు.....
3. చిరునామా.....
4. అర్హతలు.....

అభ్యర్థులు తమ ప్రయాణ, భోజన ఖర్చులను తామే భరించవలెను. శిక్షణకాలంలో అభ్యర్థులకు నాగార్జునసాగర్‌లో ఉచిత సౌకర్యం మాత్రం కల్పించబడును.

డైరెక్టర్,
యాత్రికశాఖ
5—9—59—60, బషీర్‌బాగ్.
హైదరాబాదు.



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada.
Phones: 75667 & 75226.



సెలక్ట్ (మద్రాస్)లో నేటి చూడండి.
25-4-75 శుక్రవారం మొదలు (రోజూ 3 ఆటలు.)
కామెడీ పిక్చర్ కోడెనాగు (తెలుగు) ఈస్ట్‌మన్ కలర్.
వారాగణం: శోభన్‌బాబు, చంద్రకళ, జగ్గయ్య, లక్ష్మీ, చంద్రమోహన్, అత్రేయ, రాజబాబు, సూర్యకాంతం, అల్లు రామలింగయ్య. మొదలగువారు నటించిన చిత్రం.
నిర్మాత : యం. యస్. రెడ్డి.
దర్శకత్వం : కె. యస్. ప్రకాశరావు.